# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం । 5 । ఏప్రిల్ । 2025 । పేజీలు: 5





## మళ్లీ సారే కావాలంటున్నారు

### మాజీ మంత్రి జోగు రామన్న

2

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచండి



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ని ర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణం లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూగర్భజ లాల రీచార్జ్ కార్యాచరణ ప్ర ణాళిక పై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఏ పీ వో ఖుష్బూ గుప్తా తో కలసి సంబంధిత అధికారులతో స మీక్ష సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్ట్ లో ఉన్న పనుల వే గాన్ని పెంచడానికి ముఖ్యంగా బేస్‌మెంట్ పూర్తి చేసుకుంటే ఇళ్లకు తక్షణమే డబ్బు చెల్లిం పులు జరుగుతాయని, ఈ ది శగా అధికారులు వేగం పెంచా లని ఆదేశించారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస మెంట్ ఏరియా 400 ఎస్ ఎఫ్ టి కంటే ఎక్కువ గాని, తక్కువ గాని, ఉండకూడదని,సిమెంట్ ఇటుకల తోనే గోడలు నిర్మించు కోవాలని, లోకల్ ఇటుకలు వా డకూడదని అన్నారు.నిరుపేద లబ్ధిదారులు బేసెమెంట్ నిర్మిం చుట కొరకు ఎస్ ఎచ్ జి గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం పొంద వచ్చుని అందుకు డి ఆర్ డి ఓ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలాల వారీగా ఎంపిక చే సిన గ్రామాలల్లో ఎంపీడీఓ ఆ ధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు 20 నుండి 30 బేసెమెంట్ లు నిర్మించాలని, ఏ ఈ లు ఫొటో అప్ లోడ్ చేయాలనీ అన్నా రు.ఇందిరమ్మ ఇళ్లు అత్యంత ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్ట్ అని, దీనిని విజయవంతంగా పూర్తి చేసేందుకు పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి డబ్బు లను నాలుగు విడతల్లో మం జూరు చేయడం జరుగుతుంద నీ, మొదటి విడత చెల్లింపు లు. బేస్‌మెంట్ లెవెల్ పూర్త యిన ఇళ్లకు రూ. 1 లక్ష అం దించాల్సి ఉంటుందని, అలా గే ఇండ్ల వివరాలు హౌసింగ్ వి భాగానికి పంపితే వెంటనే ఆ చెల్లింపులు జరుగుతాయని చె ప్పారు. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంకా ప్రారంభం కానీ చోట త్వ రగా ప్రారంభించాలని, మెస్త్రీ లను ఒక్కొక్క మండలం నుం డి కొంత మందిని తీసుకొని వా రికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. మోడల్ విలేజ్ నిర్మాణ పను లు జూన్ 30 లోగా పూర్తి చే యాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నా రు.

## రామ నవమికి ఆదిలాబాద్‌లో భారీ శోభాయాత్ర

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి) శ్రీ రామనవమి సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ ఎడాది సైతం ఆదిలాబాద్ పట్టణంలో భారీ శోభయాత్ర చేపడుతున్నట్లు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. శోభయాత్ర కోసం స్థానిక గోపాలకృష్ణ మ ఠం వద్ద చేపడుతున్న శ్రీరాము ని విగ్రహ నిర్మాణ పనులను శు క్రవారం ఆయన పరిశీలిం చారు. ఈనెల 6న స్థానిక గోపా లకృష్ణ మఠం నుండి సాయం త్రం 5 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందని, హిందు వులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కో రారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, శ్రీరామనవమి ఉ త్సవ సమితి అధ్యక్షుడు రాళ్ల బండి మహేందర్, జోగు రవి, రఘుపతి, తదితరులు పాల్గొ న్నారు.



## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్




2

# హెచ్చరికా బోర్డు మరోసారి మాయం చేసే కుట్ర

### ప్రభుత్వ స్థల ఆక్రమణకు అక్రమార్కుల యత్నం

### హైచ్చరికా బోర్డు తొలగించే ప్రయత్నం చేస్తున్న అసలు దొంగలు ఎవరో..

### 80 లక్షల డీల్ లో అధికారుల పాత్ర నిజమేనా.?



ప్రజాజ్యోతి ఏప్రిల్ 4(చెన్నూర్) గత పదేళ్ల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన చెన్నూర్ పట్టణ శివారులో గల ప్రభుత్వ స్థలంలో ఇటీవలే చెన్నూరు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ఓ దుండగుడు మరోమారు తొలిగించే ప్రయత్నం చేసాడు. గత నెల రోజుల క్రితమే ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డు రాత్రికి రాత్రే కొందరు దుండగులు మాయం చేయగా చెన్నూర్ ఎమ్మార్వో పోలీసులకు పిర్యాదు చేసినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిచ్చింది. బోర్డు మాయం చేసిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గత సీఐ రవీందర్ ను ప్రశ్నించగా, చెన్నూరు ఎమ్మార్వో తూతు మంత్రంగా పిర్యాదు చేసి, నామమాత్రపు ఎంక్వయిరీ మాత్రమే చేయమని చెప్పినట్లుగా అప్పటి సీఐ రవీందర్ పేర్కొన్నారు. నేడు కూడా అట్టి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నంగా బోర్డు తొలగించే ప్రయత్నం చేయడంపై చెన్నూరు అధికారుల తీరుపై మరిన్ని అనుమానాలకు బలం చేకూరుతుంది. శనిగకుంట మత్తడి పేల్చివేత వ్యవహారానికి మళ్ళీ విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు గానూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో పాటు ఆస్నాద్ గ్రామంలో విధులు నిర్వహించే ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేతులు కలిపి ప్రజల ఊహలకు అందని రీతిలో వ్యూహాలు రచిస్తునారు అన్ని గుసగుసలు వినిపిస్తున్నవి. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికార యంత్రాంగం, రాజకీయ నాయకుల వ్యూహాల్లో చిక్కుకుని మౌనంగా నిలిచిన పరిస్థితి తలెత్తింది. పట్టణ శివారులోని సర్వే నెం 863లో విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిలో కొన్ని రోజుల క్రితం చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ ప్రభుత్వ స్థలంగా గుర్తించి హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేయగా, రాత్రికిరాత్రే కొందరు వ్యక్తులు మాయం చేయడం స్థానికంగా దుమారం లేపగా, తహసీల్దార్ మల్లిఖార్జున్ చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అధికారికంగా ప్రభుత్వ భూమిగా గుర్తించి హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, వారి హెచ్చరికను లెక్కచేయకుండా బోర్డు మాయం చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అట్టి స్థలాన్ని ఆక్రమించే కుట్ర చేస్తున్న వ్యక్తులే బోర్డు మాయం వెనక అసలు సూత్రదారులు అనడానికి పలు ఆధారాలు ఉన్నప్పటికీ వారిపై నేటికీ చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ స్థల ఆక్రమణలో ఓ కారుతో పాటు 80 లక్షల డీల్ లో అధికారుల పాత్ర ఉందా అన్ని అనుమానాలు రేకెస్తున్నాయి.

#### అధికార యంత్రాంగమా నీవెక్కడ..?

ఆక్రమణకు ప్రయత్నిస్తున్నది ప్రభుత్వ స్థలం కాగా, జిల్లా స్థాయి అధికారులు సైతం స్పందించకపోవడం స్థానికంగా విమర్శలు తావిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో అసలు అధికార యంత్రాంగం అనేది ఉందా అంటూ స్థానికులు అధికారుల తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. హెచ్చరికా బోర్డు మాయం చేసినప్పటికీ స్థానిక ఎమ్మార్వో నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహారిస్తుండగా, ప్రభుత్వ స్థల అక్రమణలో చేసుకున్న 80లక్షల డీల్ వెనక జిల్లా స్థాయి అధికారులకు సైతం భారీగానే ముడుపులు అందిన కారణంగానే ప్రభుత్వ స్థలం కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని, పట్టణానికి చెందిన ఓ దళితుడి పేరున ఒప్పంద పత్రాలు రాసుకొని, అక్రమార్కులు ఏకంగా ఎనభై లక్షలకు డీల్ కుదుర్చుకున్నట్లు స్థానికంగా చర్చనీయం అవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే కుట్ర పన్నుతూ హెచ్చరికా బోర్డులను మాయం చేసే కుట్ర పన్నుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని అధికారుల నిజాయితీ నిరూపించాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదని, మరి ఈ సారైనా బోర్డు తొలగించే ప్రయత్నం చేసిన వ్యక్తుల పట్ల ఎలా వ్యవహారిస్తారో అంటూ స్థానికులు వేచి చూస్తున్నారు.



## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

ప్రజాజ్యోతి ఏప్రిల్ 04(చెన్నూరు) చెన్నూరు పట్టణ పరిధిలో గత కొద్ది రోజులుగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. పట్టుబడిన దొంగ కోటపల్లి మండలం అన్నారం గ్రామానికి చెందిన ముస్కె జగదీశ్ కాగా, జల్సాలకు అలవాటు పడిన అతను గత కొద్ది రోజుల క్రితం రాత్రి వేళ కిరణ్ ఆసుపత్రి ఆవరణలో గల ద్విచక్ర వాహనంతో పాటు ఎస్జీవీ స్కూల్ ఎదుట నిలిపిన మరో ద్విచక్ర వాహనం దొంగిలించబడినట్లుగా వచ్చిన పిర్యాదు ఆధారంగా ఎస్సై సుబ్బారావు విచారణ చేపట్టగా, శుక్రవారం రోజున జగదీశ్ దొంగిలించిన ఓ ద్విచక్ర వాహనాన్ని చెన్నూరులో అమ్మేందుకు తీసుకువస్తుండగా గుర్తించిన ఎస్సై సుబ్బారావు అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా చెన్నూరులో రెండు ద్విచక్ర వాహనాలతో పాటు భూపాలపల్లిలోనూ ఓ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించినట్లు జగదీశ్ ఒప్పుకున్నాడని, అతని నుండి మూడు ద్విచక్ర వాహనాలకు స్వాధీనం చేసుకొని జగదీశ్ ను రిమాండ్ కు తరలించినట్లు సీఐ దేవేందర్ రావు పేర్కొన్నారు.



## హనుమాన్ మాలా దారులకు బీజేవైఎం నాయకుడి భీక్ష

ప్రజాజ్యోతి ఏప్రిల్ 04(చెన్నూరు) దేశమంతా హిందుత్వాన్ని చాటి చెప్పాలని చెన్నూరు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏతం శివకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున చెన్నూర్ పట్టణ కేంద్రంలో హనుమాన్ దీక్షలో ఉన్న మాలాదారులకు బిక్ష ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించారు. ఇట్టి భీక్షలో దాదాపు 500 మంది స్వాములు బీక్ష కార్యక్రమానికి హాజరయ్యారని, స్వాములంతా కార్యక్రమానికి వచ్చి హిందువుల ఐక్యతను చూపారని, ఇదే తరహాలో దేశ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములై జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని శివకృష్ణ పిలుపునిచ్చారు.

## కొమురం భీం జిల్లా కేమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికల తేదీలు ఖరారు

కాగజ్ నగర్ టౌన్ :(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 4 కొమురం భీం జిల్లా కేమిస్ట్ %ం% డ్రగ్గిస్ట్ ఆసోసియేషన్ ఎన్నికల తేదీలు ఖరారు చేసినట్లు ఎన్నికల పరిశీలన అధికారి అడ్వొకేట్ ధీరఖ్ భౌమిక్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు తెలుపుతూ ఎన్నికల నోటిఫికేషన్ కొమురం భీమ్ జిల్లా కెమిస్ట్ %ం% డ్రగ్గిస్ట్ ఆసోసియేషన్ అధ్యక్షులు, మరియు ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అలాగే నామినేషన్ తేది తెలియచేస్తూ 19-04-2025 రోజున కాగజ్ నగర్ మండలంలోని సమిరన్ రేణుక హాస్పిటల్ నందు మధ్యాహ్నం 02:00 నుండి 05:00 గంటల వరకు నిర్వహిస్తాము అని తెలిపారు మరియు ఎన్నికలు తేది 20-04-2025 రోజున వాసవి గార్డెన్ కాఘజనగర్ నందు ఉదయము 9గం: నుండి మధ్యనము 2గం: వరకు అలాగే ఎన్నికల కౌంటింగ్ మరియు ఫలితాలు మద్యాహ్నం 3గం:ల నుండి సాయంత్రము 5గం:ల వరకు నిర్వహించి అనంతరం ఫలితాలు వెల్లడించడం జరుగుతుంది అని తెలిపారు.





### సిసిఐ పరిశ్రమ ఏర్పాటుతో

## ఆదిలాబాద్ ముఖ చిత్రంలో మార్పు

### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి) సిసిఐ పరిశ్రమ పునః ప్రారం భ మైతే ఆదిలాబాద్ జిల్లా ముఖ చిత్రం మారనుందని, ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఎన్ని పోరాటా లు చేసేందుకైనా సిద్ధమని మాజీ మంత్రి, బీ.ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న పు నరుద్ఘాటించారు. సి ఐ సాధన కమిటి ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ పునరుద్ధరనే ధ్యేయంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శు క్రవారంతో ముగిసాయి. గత పదిహేడు రోజులుగా రిలే నిరా హార దీక్షలను చేపట్టగా మాజీ మంత్రి జోగురామన్న నేతృ త్వంలో సమితి సభ్యులు ఢిల్లీ లో కేంద్ర భారి పరిశ్రమల శాఖా మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫ్యాక్టరీ ఆవ శ్య కతను వివరించి, వెంటనే సిసిఐ ని పునః ప్రారంభించాల ని కోరగా అందుకు ఆయన సా నుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో దీక్షల్లో పాల్గొన్న వారికి నిమ్మరసం అందించి వి రమింపచేశారు. సిసిఐ సాధన కమిటి ద్వార చేపడుతున్న ఉ ద్యమాలను కమిటి కన్వినర్ ద ర్శనాల మల్లేష్, కో కన్వీనర్ విజ్జగిరి నారాయణ తదితరు లు వెల్లడించారు. ఈమేరకు మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న మాట్లాడుతూ... సిసిఐ పునః ప్రారంభానికి గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో అనేక మా ర్లు కేంద్ర మంత్రులను కలిశామ ని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లే నప్పటికీ అన్ని విధాలా తమ వంతు సహకారం అందిస్తామ ని మాజీ మంత్రి కెటిఆర్ ప్రక టించిన విషయాన్నీ గుర్తు చేశా రు. వందేళ్ళకు సరిపడా ముడి సరకు కలిగిన ఫ్యాక్టరీ ప్రారంభ మైతే జిల్లా అభివృద్ధి పథాన నడుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయమై సాధన సమితి స భ్యులతో కలిసి ఢిల్లీకి వెళ్లామ ని తెలిపారు. ఎంపీ గోడం నగే ష్ కు ఫోన్ ద్వార సమాచారం అందించగా అహంకార పూరి తంగా సమాధానాలు ఇవ్వడం సరికాదన్నారు. కేంద్ర భారి పరి శ్రమల శాఖ మంత్రిని కలిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ ఆవశ్య కతను వివరిస్తే అయన సాను శాఖకూలంగా స్పందించారని తెలిపారు. ఆరు నెలల్లో ఫ్యా క్టరీ పునరుద్ధరనపై స్పష్టత ఇ స్తామని ఆయన హామీ ఇచ్చిన ట్లు పేర్కొన్నారు.సిసిఐ పునరు ద్ధరణ జరిగేంత వరకు విశ్రమిం చబోమని స్పష్టం చేశారు. స్థాని క ఎంపీ ఎమ్మెల్యే వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఆదిలా బాద్ భవిష్యత్తును సైతం రియల్ ఎస్టేట్ గా మార్చుకొనీ భ విష్యత్తు ఆదిలాబాద్‌పై నీళ్లు చల్లు తున్నారు అన్నారు.. ఈ కార్యక్రమంలో సిసిఐ కమిటీ సభ్యులు విజ్జగిరి నారాయణ టింగని పోశెట్టి, గుడిపెల్లి నగే ష్ , కొండ రమేష్,బొల్లు ఈశ్వర్ ఎస్ అరుణ్ కుమార్,ఉజిగిరి విట్టల్ వెంకట నారయణ, బ మాన్ జగన్ బొజ్జ ఆశన్న, దర్శ నాల నగేష్ ,సిర్ర దేవేందర్ త దితరులు పాల్గొన్నారు.

## మళ్లీ సారే కావాలంటున్నారు

### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4 (ప్రజా జ్యోతి) మళ్లీ కెసిఆర్ సీఎం కావాలి ప్రజలు కోరుకుంటున్నారని,, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులతో పాటు సం క్షోభాన్ని ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి జోగు రామ న్న అన్నారు . మోసపూరిత బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ యువత స్వచ్ఛందంగా టిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపడం జరుగు తుందన్నారు.శుక్రవారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బేల మండలం బాది గ్రామానికి చెందిన సీడంనందు బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీమంత్రి జోగు రామన్న గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జోగు రామన్న గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఆదివాసులకు తీవ్ర నష్టం జరుగుతుందని గ్రహించి, గ్రామాలలో ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతుంది అన్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ హయాంలో ఆదివాసీలకు అన్ని విధాల ప్రోత్సాహం లభించిందని కొనియాడారు.. మళ్లీ కెసిఆర్ పాలన కావాలని కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ మనోహర్, ప్రమోద్ కుమార్, గంభీర్, సతీష్ పవర్, తేజ రావు, మధుకర్, అరుణ్ కొడప, వివేక్, తన్వీర్, పోతా రెడ్డి, దయాకర్ భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల అభివృద్ధికి నిరంతరం కృషి

## ఎంపీడీఓ రమేష్



**కాగజ్ నగర్ రూరల్: ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి)** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బుద్ధ రమేష్ కోసిని గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక%శీ% క్రింద చేపడుతున్నటువంటి కేబీ లెఫ్ట్ కెనాల్ పూడికతీత పనులను పరిశీలించారు అనంతరం కూలీలతో సమావేశమై ఉపాధి హామీ కులీలకు అవగాహన కల్పిస్తూ పని వద్ద వారికి సౌకర్యార్థం వేసవికాలం ఇబ్బందులకు గురికాకుండా ఉండటం కోరకు ఏర్పాటు చేసినటువంటి త్రాగు నీరు, మరియు నీడ కొరకు తాత్కాలిక టెంట్ మరియు డిహైడ్రేషన్ కాకుండా ఓ.ఆర్.ఎస్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు మరియు ఉపాధి హామీలో చెప్పట్టే పనులు చిన్న నీటి కుంటలు, గ్రామీణ రహదారులు, కాల్వ పూడిక, ఫారం పండ్స్, ఫిష్ ఫండ్స్ లాంటి పనుల గురించి తెలియచేస్తూ కూలీలకు పూర్తి మొత్తములో డబ్బులు రావాలి అంటే ఏ మేరకు పని చేయాలి వారికి సగటు పూర్తి కూలీ 307 రూపాయలు రోజువారీగా రావాలంటే కొలుతల ప్రకారము పని చేయాలని జాబ్ కార్డ్స్ లో పని చేసిన వివరాలు ఎలా నమోదు చేసుకోవాలి అన్న విషయాలపై వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ చంద్రశేఖర్. పంచాయతీ కార్యదర్శి.సలీం,టెక్నికల్ అసిస్టెంట్ సోయోబ్ మరియు. ఫీల్డ్అసిస్టెంట్ పోశెట్టి.మెట్స్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభ యాత్ర



దండేపల్లి, ప్రజాజ్యోతి :హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం దండేపల్లి మండలంలో హనుమాన్ దీక్ష స్వాములు ఘనంగా హనుమాన్ శోభ యాత్ర ను నిర్వహించరు. శోభ యాత్ర దండేపల్లి మండలం మ్యాదరిపేట్ హనుమాన్ దేవాలయం నుండి ముత్యంపేట హనుమాన్ ఆలయం వరకు కొనసాగింది. హనుమాన్ శోభ యాత్రలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు.మండలం నుండి పెద్ద ఎత్తున హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొని భక్తి శ్రద్ధలతో నృత్యాలు చేస్తూ శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించరు. శోభ యాత్ర ముగిసిన అనంతరం ముత్యంపేట దుర్గ ఫంక్షన్ హాల్ లో హనుమాన్ స్వాములు హనుమాన్ చాలీసా పారాయణం చేసి, సామూహిక భీక్షను స్వీకరించరు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఈ శోభ యాత్రలో పెద్ద ఎత్తున హనుమాన్ దీక్ష స్వాములు,భక్తులు పాల్గొని హిందువుల ఐక్యత చాటడం గొప్ప పరిణామం అని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు తమ వంతు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక సంతోష్, ఎంబడి సురేందర్, గోపతి రాజయ్య, గాదె శ్రీనివాస్, మోటపలుకుల గురువయ్య, బెడద సురేష్, బత్తుల శేఖర్, బోడకుంటి వెంకటేష్, గాడికొప్పుల సురేందర్, సత్యనారాయణ, ముత్తె అనిల్, ముత్తె వెంకటేష్, నలిమెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ రమా బాయిల పెళ్లి రోజు

**వాంకిడి, ఏప్రిల్ 4.(ప్రజా జోతి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,రామాబాయిల 119వ పెళ్లి రోజుని వాంకిడి జేత్వాన్ బుద్ద విహార్ లో ఘనంగా నిర్వహించారు.4 ఏప్రిల్ 1906లో రామా బాయి అంబేద్కర్ ల వివాహం మహారాష్ట్రలోని ముంబాయి లో జరిగిందని,నిరుపేద కుటుంబానికి చెందిన రామాబాయి నీ అంబేద్కర్ తండ్రి రాంజీ సత్పాల్ పంచుల సమక్షంలో వివాహ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,మండల అధ్యక్షులు జైరాం ఉప్రేలు పెర్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోగా , ప్రజలకు మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ తోపాటు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జయరాం, ఎస్ ఎస్ డి జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్,బౌద్ధ సమాజ్ అధ్యక్షులు మహాత్మే రాజేంద్ర ప్రసాద్ అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రాంటెకే ప్రతాప్,కోశాధికారి విజయ్,అంబేద్కర్ యువజన,సంఘం నాయకులు రోషన్ ఉప్రే, నాయకులు దుర్గం మనోజ్, దుర్గం ప్రశాంత్,జీవన్, విఠల్, నాగ్ సేన్,రమేష్, పోచాల,శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.




# ఆరా కోరా వసతులతో వాంకిడి ఎక్సైజ్ చెక్ పోస్ట్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** ప్రభుత్వానికి కావలసినంత ఆదాయాన్ని సమకూర్చి పెట్టే ఆదాయపు శాఖల లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు కనీస వసతులు లేక ఇబ్బందులతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం తక్షణమే ఆయా ప్రభుత్వ ఆదాయపు శాఖలో అక్కడ పనిచేసే ఉద్యోగులకు కనీస వసతులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రభుత్వానికి కావలసినంత ఆదాయాన్ని సమకూర్చే ఆఫీసుల్లో సంపూర్ణ అధికారులను నియమించకపోవడంతో ప్రవేట్ వ్యక్తులతో చూచి చూడనట్లు వేవరించడం తో ప్రభుత్వ ఆదాయానికి గండి పడే ప్రమాదం నెలకొన్న వైనం కొమరం భీం జిల్లా కేంద్రంలో గల ఆదాయపు శాఖలో పనిచేస్తున్న ప్రైవేట్ వ్యక్తులను వెంటనే తొలగించి ప్రభుత్వ అధికారులను నియమించి ప్రభుత్వ ఆదాయం గండిపడకుండా చూడాల్సిన అవసరం ఉందంటున్న స్థానికులు ఆసిఫాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందకపోవడానికి ఇది నిదర్శనంగా భావిస్తూ ప్రభుత్వం తక్షణమే ఆదాయపు శాఖలకు అధికారుల ను నియమించి కనీస వసతులు ఏర్పాటు చేసి ఆసిఫాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్న స్థానికులు.





# బిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుంది

## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** బీ.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను అట్టహాసంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో నిర్వహించనున్నట్లు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. సభ విజయవం తానికి చేపట్టాల్సిన కర్యచార నపై ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ నేతలతో ఆయన చర్చించారు. సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షు లు కెటిఆర్, మాజీ మంత్రి జో గురామన్న లతో పాటు పలు వురు మాజీ మంత్రులు, ము ఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సభను భారి ఎత్తున చేపట్టను న్న నేపథ్యంలో ముఖ్య నేతల తో మాజీ సిఎం కెసిఆర్ సుదీ ర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభు త్వం అనుసరిస్తున్న విధానా లు, ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు, తదితర అంశాల పై సమావేశంలో చర్చించినట్లు మాజీ మంత్రి జోగురామన్న తె లిపారు. బిఆర్ ఎస్ రజతోత్స వ సభ చరిత్రలో నిలిచే స్థాయి లో ఉంటుందని, అందుకుపార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా ప ని చేయనున్నామని పేర్కొన్నా రు.భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ ) రజతోత్సవ కార్యక్ర మాల నేపథ్యంలో పార్టీ అధినే త కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో ఈ నెల 27 న వరంగల్ లో జ రగనున్న బహిరంగ సభ , పార్టీ రజతోత్సవ కార్యక్రమాల ని ర్వాహణ అంశంపై సమావేశం లో చర్చించారు. ఈ సమావే శంలో మాజీ ఎంపీలు బోయి నపల్లి వినోద్ కుమార్ , జోగిన పల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమ లాకర్ , మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , పార్టీ రాష్ట్ర నాయకు లు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఉమ్మ డి జిల్లా నాయకులూ పాల్గొ న్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వాంకిడి, ఏప్రిల్ 04( ప్రజా జ్యోతి )**వాంకిడి మండల కేంద్రము లోని జాతీయ రహదారి నుండి జేత్వాన్ బుద్ద విహార్ మీదుగా ఉపాధి హామీ పథకం నుండి దాదాపు 20 లక్షల అంచన వ్యయ%శీ%తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శు క్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం ప్రశాంత్,జీవన్ లతో భారతీయ బౌద్ధ మహాసభ,అంబేద్కర్ సంఘం నాయకులు ప్రారంభించారు.5 లక్ష విలువ చేసే 4 సీసీ రోడ్లు మంజూరు అయినట్లు, జాతీయ రహదారి చిన్న వాంకిడి రోడ్డు,జ్యోతి బాపులే సంక్షేమ భవనం,దాని చుట్టూ పక్కల రోడ్లను నిర్మించడానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్,ఎమ్మెల్సీ దండే విఠల్ లు నిధులు మంజూరు చెదరని మండల పార్టీ నాయకులు ప్రశాంత్, జీవన్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్,మండల అధ్యక్షులు జైరాం,నాయకులు దుర్గం సందీప్,విజయ్,రోషన్,ప్రతాప్, దేవా,పోచయ్య, మనోజ్ పాల్గొన్నారు.

# ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

## బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఇండ్లులేని నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జనవరి 26న సీఎం రేవంత్ లాంఛనంగా ప్రారంభించారు తొలి విడతగా తాండూరు మండలంలోని గోపాల్ నగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు ఈ పథకం కింద 219 దరఖాస్తులు రాగా 58 మంది లబ్ధిదారులను ఎంపికచేశారు అందులో భాగంగా శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అని ఇల్లు లేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి వసంత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### పట్టణ ఎస్సై జి రాజశేఖర్

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 04( ప్రజాజ్యోతి):** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని క్యాతనపల్లి ఫ్లై ఓవర్ వద్ద ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు మీదగా రామకృష్ణాపూర్, గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లి వైపు వెళ్లే రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందని ప్రతి వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిబంధనలు అతిక్రమించ రాదని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలను అనుసరిస్తూ వాహనాలను నడిపే వాహనదారులకు ఎస్ఐ జి రాజశేఖర్ గులాబీ పూవులు ఇచ్చి అభినందించారు. ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించినందుకు పట్టణ పోలీసులకు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జి రాజశేఖర్, అదనపు ఎస్ఐ లలిత, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం

### బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీగా చేరికలు

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధి విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చే సిందేమీ లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే గ్రామాల్లో అభి వృద్ధి జరుగుతుందని ఖానా పూర్ నియోజకవర్గ శాసన స భ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోనీ ఎస్సీ వా డను సందర్శించారు. కాలనీ వాసులతో మాట్లాడి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పదేళ్ల పాలనలో గ్రామా లు అంధకారంలో నెట్టవేయబ డ్డాయని, తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేపట్టేందుకు ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ద శల వారీగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరి ష్కరిస్తున్నా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా చేపడుతున్న సం క్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.యువత రాజీవ్ యువ వికాసం పథకానికి అప్లై చేసుకోవాలని సూచించారు. కాలనిలో నెలకొన్న రోడ్డు, ము రికి కాలువల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హా మీ ఇచ్చారు. అనంతరం బిఆ ర్ఎస్ పార్టీ నుండి పలువురు నాయకులు శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు, కాలని వాసులు తదితరులు పాల్గొ న్నారు.

# రుణమాఫీ కాలే.. రైతు భరోసా రాకపాయే



### రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు

### సంగెపు బొర్రన్న

**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రుణమాఫీ రాకపా యే, రైతు భరోసా అందక పా యే ఇక రైతులు ఎట్లా వ్యవ సాయ సాగు చేసేది అని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షు డు సంగెపు బొర్రన్న వాపోయా రు. శుక్రవారం ఇచ్చోడ లో ఆ యన విలేకరుల తో మాట్లా డు తూ సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయ రంగాన్ని రైతులు సాగు చేస్తున్న పంట భూము లకి పంట పెట్టుబడి ఆర్థిక స హాయం కింద ఒక ఎకరాకి 12 వేల రూపాయలు ఇస్తానని చె ప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం గత ఖరీఫ్ సీజన్ లో వే యవలసిన పంట పెట్టుబడి ఆర్థిక సహాయం అందక, ఈ యాసంగి పంటలో కూడా రైతు భరోసా నిధుల పూర్తి స్థాయిలో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురైనా సం దర్భాలు కోకొల్లలు, మన ఆది లాబాద్ జిల్లాలోని మొత్తం రై తుల సంఖ్య 1,63,359 మం దిలో, ప్రస్తుతం రైతు భరోసా కేవలం ఒక ఎకరం ఉన్న రైతు లు 11,397 రెండు ఎకరాలు న్న రైతులు -30,199,మూడు ఎకరాలున్న రైతులు ౹36,514 నాలుగు ఎకరాలున్న -22,261 నాల్గు ఎకరాల వరకు ఉన్న మొత్తం రైతుల సంఖ్య 1,00, 3 71 మందికి మాత్రమే రైతు భ రోసా నిదులు తమ తమ బ్యాంక్ ఖాతాలో జమ చేయ డం జరిగిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లాలో రైతు భరోసా నిధు లు జమ కానటువంటి రైతుల సంఖ్య 62 వేల 978 మందికి జమ కానటువంటి పరిస్థితి దా పూరించింది. ఒక పక్కరాష్ట్ర ప్ర భుత్వం పంట రుణమాఫీలో స్పష్టత లేకపోవడంతో జిల్లాలో పంట రుణమాఫీ కానీ రైతుల సంఖ్య 27,432 మందికి రుణ మాఫీ కానటు వంటి పరిస్థితి ఉందని అయన అన్నారు.రైతు భరోసా ఇచ్చేదానిలో స్పష్టత లేదు,,, పంట రుణమాఫీలో స్పష్టత లేని కారణంగా రైతు లు ఆర్థికంగా ఎదగలేని పరిస్థి తి ఉందని పేర్కొన్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం పున: పరిశీలన చేసి రైతులందరికి రైతు భరోసా నిధులతో పాటు పంట రుణమాఫీ పూర్తి స్థాయి లో మాఫీచేయాలని రాష్ట్ర ప్ర భుత్వానికి డిమాండ్ చేశారు. ఇందులో పాల్గొన్న రైతులు ఊశన్న, బిక్కులాల్, భాస్కర్, ఎర్రన్న, మల్లేష్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చిన వాహనాలు సీజ్





### ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జివ న్ రెడ్డి

### ప్రజలకు ఇబ్బంది కలిగించే, సౌండ్ పొల్యూషన్ చేసే సైలె న్సర్ల తొలగింపు, వాహనాలు సీజ్

### అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ను వాహనాలకు బిగించరాదు

### ఇప్పటివరకు 50 అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు స్వాధీనం

### ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటుచేసిన వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం మరియు పబ్లిక్ న్యూసెన్స్ కేసులు నమోదు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి)**ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్ల ను బిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదిలాబా ద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వాహనాలకు కంపె నీ నుండి వచ్చిన సైలెన్సర్లు కా కుండా వాటిని తొలగించి అధి క శబ్దం వచ్చే సైలెన్సర్లను అ మర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా యువత కొందరు ప్రజలు శబ్దం వచ్చేలా సైలెన్సర్ల ను ఏర్పాటు చేసి ప్రజలకు ఇ బ్బంది కలిగించడం జరుగు తుందని, ఇకనుండి వాటిని పూర్తిగా కట్టడి చేయనున్నట్లు తెలిపారు. అలాంటి వాహనా లను సీజ్ చేయడంతో పాటు పబ్లిక్ న్యూసెన్స్ కేసు, మరి యు ఎంవియాక్ట్ కేసు, పట్టణ మిషన్స్ కేసులు నమోదు చే య బడతాయని, వాహనాన్ని సీజ్ చేసి కంపెనీ నుండి ఉన్న టువంటి సైలెన్సర్ ని అమర్చి న తర్వాతనే వాహనాన్ని ఇవ్వ డం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, తల్లి దండ్రులు, యువత వాహనా లపై ప్రత్యేక శ్రద్ధ వహించి సౌం డ్ పొల్యూషన్ అరికట్టాలని తెలిపారు. ఇతర సైలెన్సర్లను ఏర్పాటు చేసి రోడ్లపై తిరగడా నికి అనుమతి లేదని తెలిపా రు. ఈ సందర్భంగా పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లను అమర్చి న 50 వాహనాలను సీజ్ చేసి వాటి సైలెన్సర్లను స్వాధీనపర చుకోవడం జరిగిందని తెలిపా రు. కంపెనీ నుండి వచ్చే సైలె న్సర్లను ఏర్పాటు చేసుకున్న తర్వాత వారిపై కేసు నమోదు చేసి, జరిమానాలు విధించి వి డిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు.

# తాగు నీటి కోసం రోడ్డు పై మహిళలు ఆందోళన





**నార్నూర్ ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని విజయ్ నగర్ మరియు కొత్తపెల్లి %ష్ట్ర% గ్రామంలో కాలనీలో గత వారం రోజుల నుండి నీరు రాకపోవడంతో ఆ వాడకు చెందిన మహిళలు శుక్రవారం రోడ్డుపై ఖాళీ బిందెలతో రోడ్డు పై ఆందోళన చేపట్టారు.ప్రభుత్వం కోట్లకు కోట్లు నిధులు వెచ్చించి ఇంటింటా నీరు సరఫరా చేయాలని ఆదేశించిన భగీరథ నీటి ఇప్పటి వరకు నీరు సరిగా వచ్చిన దాఖలు లేవన్నారు.ఇప్పటి కైన ప్రజాప్రతినిధులు అదికారులు నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు విజయనగర్ కాలనీలో నీటి ట్యాంక్ ధర మంచినీటి అందించారు.

# 9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

### సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్ర శే ఖర్ రూ 39,600/- నగదు,9 మొబై ల్ ఫోన్లు,7 బైక్స్, పేకాట ము క్కలు స్వాధీనం అదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు



**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి)** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం స్థానిక జెడ్పి క్వార్టర్స్ ఏరియా వద్ద పేకాట ఆడుతున్నారని వి శ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖ ర్ ఆధ్వర్యంలోని బృందం దాడి చేయగా 9 మంది పేకాట ఆడు తూ పట్టు పడ్డారని సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బి చంద్రశేఖర్ తెలి జేశారు. వీరి వద్ద నుండి రూ 39,600/- నగదు, పేకాట ము క్కలు,7 బైకులు, 9 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోని ఆది లాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కి కేసు నిమిత్తం అందజే యడం జరిగిందని తెలిపారు. పట్టుబడ్డ వారి వివరాలు కుందావార్ రాజేష్, టీచర్స్ కాలనీ,దేగావత్ అశోక్, టీచర్, నల్లూరి దామోదర్ భుక్తాపూర్, టి సునీల్ గౌడ్ భుక్తాపూర్, బెజ్జంకి అనిల్, విద్యానగర్. కే గజానన్, వని, తోట శ్రీనివాస్ రవీంద్ర నగర్,సిగ్గం రాజేష్,జీ ఎస్ ఎస్టేట్, ఆకుల భూమ య్య లపై కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ తో పాటు వారి సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.




## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

నార్నూర్ ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి) భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నారు. నార్నూర్ మండలంలోని మాలేపూర్ ఉమ్రి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే ఆధ్వర్యంలో నిర్వహించిన లిజై బాపు జై బీమ్ జై సంవిధన్ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అపహాస్యం చేస్తూ బీజేపీ నాయకులు పార్లమెంట్ లో మాట్లాడటం రాజ్యాంగాన్ని ఖుని చేసే ప్రయత్నమే అని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాది అలీ, మహిళా నాయకురాలు ప్రణీత బానోత్, మాజీ ఎంపిటిసి పరమేశ్వర్, రాథోడ్ దత్తారం, డైరెక్టర్ దుర్గే కాంతారావు, %ూవీజ% డైరెక్టర్ జాదవ్ కైలాస్,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు విలాస్ ఆడే,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్, షేక్ దస్తగిరి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మైలారం దేవిదాస్, ఎస్టి సెల్ నాయకులు మోతిరామ్ మేస్రం,జాడి సంతోష్, నగేష్, శేఖర్, మాణిక్ రావు, బొజ్జు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆశ్రమ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి





**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా**

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 4, (ప్రజా జ్యోతి) ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల కు మెరుగైన విద్యనందించాల ని ఐటిడిఏ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించా రు. శుక్రవారం ఇంద్రవెల్లి మండ ల కేంద్రంలోని బాలికల ఏకల వ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠ శాలను పిఓ ఆకస్మికంగా సంద ర్శించారు. విద్యార్థులకు అంది స్తున్న విద్య, వైద్యం, భోజనం పై అధికారులను వివరాలు అ డిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా పిఓ మాట్లాడుతూ వి ద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ప్రతిరోజూ మెనూ ప్ర కారం పోషక విలువలు గల ఆ హారాన్ని అందించాలని సూచిం చారు. సబ్జెక్టుల వారీగా విద్యా ర్థులకు అర్థమయ్యే రీతిలో వి ద్యాబోధన చేయాలనీ అన్నా రు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త గా ఉండేలా చూడాలని సూ చించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరు గుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నా రు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావా లని ఉపాధ్యాయులకు సూచిం చారు. ఈ కార్యక్రమాలలో పా ఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.